## పదేళ్లు అధికారంలో ఉండి ఏం చేశారు?




ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట
మంగళవారం | 07 జులై, 2026 | పేజీలు :06

# ప్రజావాణి అర్జీల పరిష్కారంలో జాప్యానికి తావివ్వొద్దు

### వచ్చే వారంలోగా పెండింగ్ అర్జీలను పరిష్కరించాలి: హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్



**ప్రజాపక్షం/హనుమకొండ :** ప్రజావాణి కార్యక్రమంలో స్వీకరించిన అర్జీల పరిష్కారంలో ఎలాంటి జాప్యానికి తావు లేకుండా సంబంధిత శాఖల అధికారులు వెంటనే చర్యలు చేపట్టాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ ఆదేశించారు.సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రజల నుంచి వినతులు, ఫిర్యాదులను స్వీకరించారు.జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు తమ సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకురాగా, ప్రతి అర్జీని ఓర్పుగా ఆలకించిన కలెక్టర్ వాటి పరిష్కారానికి సంబంధిత అధికారులకు అక్కడికక్కడే ఆదేశాలు జారీ చేశారు.ప్రజావాణి పోర్టల్‌లో గత సోమవారం వరకు నమోదై ఉన్న పెండింగ్ అర్జీలను శాఖల వారీగా సమీక్షించిన కలెక్టర్, వచ్చే సోమవారం నాటికి అన్ని అర్జీలను తప్పనిసరిగా పరిష్కరించాలని ఆదేశించారు. నిర్దేశిత గడువులోగా పరిష్కారం చూపని అధికారులపై చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు.అదేవిధంగా ప్రత్యేక అధికారులుగా నియమితులైన జిల్లా అధికారులు తమకు కేటాయించిన గురుకుల విద్యాసంస్థలను క్రమం తప్పకుండా సందర్శించి విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలను పరిశీలించాలని సూచించారు. వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని సీజనల్ వ్యాధుల నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని, హాస్టళ్లలో దోమల నివారణ కోసం తలుపులు, కిటికీలకు మెష్ ఏర్పాటు చేయించాలని ఆదేశించారు. తాగునీటి సరఫరా, పారిశుద్ధ్య నిర్వహణ, పారుదల వ్యవస్థ, వసతి సౌకర్యాలపై ప్రత్యేక దృష్టి సారించి విద్యార్థులకు ఆరోగ్యకరమైన వాతావరణం కల్పించాలని సూచించారు.రెడ్‌క్రాస్ సొసైటీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని జిల్లాలో మరింత విస్తృతంగా నిర్వహించాలని, రాష్ట్రంలో అత్యధిక సభ్యత్వ నమోదుతో హనుమకొండ జిల్లాకు ప్రత్యేక గుర్తింపు తీసుకురావడానికి అన్ని శాఖల అధికారులు సమన్వయంతో కృషి చేయాలని కలెక్టర్ సూచించారు.ఈ ప్రజావాణి కార్యక్రమంలో మున్సిపల్, సంక్షేమం, వైద్య ఆరోగ్యం, మత్స్యశాఖ, గురుకులాలు, విద్య, వ్యవసాయం తదితర శాఖలకు సంబంధించిన మొత్తం 263 అర్జీలు అందాయని వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ వర్చువల్ విధానంలో మండల తహసీల్దార్లకు కూడా ఆదేశాలు జారీ చేశారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ఎన్. రవి, జిల్లా రెవెన్యూ అధికారి శ్రీనివాస్, జిల్లా పరిషత్ ప్రధాన కార్య నిర్వహణ అధికారి శేషాద్రి, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి మేన శ్రీను, జిల్లా ప్రణాళిక అధికారి సత్యనారాయణరెడ్డి, ఇతర జిల్లా అధికారులు, తహసీల్దార్లు పాల్గొన్నారు.

# ఆలయాల అభివృద్ధికి మాస్టర్ ప్లాన్

### ఎమ్మెల్యే కడియం శ్రీహరి

**ప్రజాపక్షం/జనగామ :** స్టేషన్‌ఘనపూర్ నియోజకవర్గ పరిధిలోని ఆలయాల అభివృద్ధికి సమగ్రమైన మాస్టర్ ప్లాన్ రూపొందించాలని మాజీ ఉపముఖ్యమంత్రి, స్టేషన్‌ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. హైధరాబాద్‌లోని దేవాదాయ శాఖ కమిషనర్ కార్యాలయంలో స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ పరిధిలోని జీడికల్, నవాబ్‌పేట, చిల్పూర్, స్టేషన్‌ఘనపూర్, మల్లికుదుర్ల ఆలయాల అభివృద్ధిపై కమిషనర్ హనుమంత రావుతో కలిసి దేవాదాయ శాఖ అధికారులు, ఆలయ కమిటి చైర్మన్లు, ఇఇ, ఇఒలతో ఎమ్మెల్యే కడియం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కడియం మాట్లాడుతూ ఆలయాల సమగ్ర అభివృద్ధికి వెంటనే మాస్టర్ ప్లాన్ రూపొందించాలన్నారు. ఈ మాస్టర్ ప్లాన్‌లో భక్తుల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనుల ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. నెల రోజులలో ఆలయాల అబివృద్ధికి సంబంధించిన పూర్తి స్థాయి సమగ్ర నివేదిక రూపొందించాలన్నారు. జీడికల్ ఆలయ అభివృద్ధికి రూ.5కోట్లతో మాస్టర్ ప్లాన్ రూపొందించాలన్నారు. నవాబుపేట ఆలయ అభివృద్ధికి రూ.3కోట్లతో, చిల్పూర్ ఆలయ అభివృద్ధికి రూ.10కోట్లతో మాస్టర్ ప్లాన్ రూపొందించాలన్నారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంత రావు, ఆలయ కమిటీ చైర్మన్లు, శ్రీధర్ రావు, నర్సింహులు, మూర్తి, ఇఇలు, ఇఒలు, దేవాదాయ శాఖ అధికారులు, పాల్గొన్నారు.

# జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు, ఆరోగ్య కార్డుల మంజూరుకు కృషి



### మంత్రి వివేక్‌వెంకటస్వామి

**ప్రజాపక్షం/ సిద్దిపేట :** అక్రిడిటేషన్ జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు, ఆరోగ్య కార్డుల మంజూరుకు కృషిచేస్తానని రాష్ట్ర కార్మిక ఉపాధి కల్పనశాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి అన్నారు. అర్హులైన జర్నలిస్టులకు తన సొంత స్థలంలో ఇంటి నిర్మాణం చేసుకుంటే 5లక్షలకు మించి మరో రెండు, మూడు లక్షలు ఇచ్చే విషయం సిఎం రేవంత్‌రెడ్డితో చర్చిస్తానన్నారు. జర్నిలిస్టులకు ఇండ్ల స్థలాల విషయం పెండింగ్‌లో ఉందన్నారు. త్వరలోనే అర్హులైన జర్నలిస్టులకు ఇండ్ల స్థలాల మంజూరుకు కృషిచేస్తానన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డులను ఎంపి రఘునందన్‌రావు, కలెక్టర్ హైమావతితో కలసి పంపిణీ చేశారు. ఈ సుందర్భంగా మంత్రి వివేక్‌వెంకటస్వామి మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలకు విస్తృతంగా ప్రచారం కల్పించారు. తాము చేసిన పొరపాట్లను సైతం ఎత్తి చూపితే సరిదిద్దుకుంటామన్నారు. తమకు జర్నలిస్టులపై కక్ష సాధింపు చర్యలు లేవన్నారు. జర్నలిస్టులు వాస్తవాలను ప్రతిభింభించేలా పత్రికల్లో వార్తలను అందించాలన్నారు. ఎంపి రఘునందన్‌రావు మాట్లాడుతూ అర్హులైన జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలతోపాటు ఆరోగ్య కార్డులను అందచేయాలన్నారు. గత మూడేండ్లుగా ఆరోగ్య కార్డులు పనిచేయకపోవటం వల్ల జర్నలిస్టులకు తీవ్ర వ్యయ,ప్రయాసాలకు గురైనారన్నారు. అనేక మంది జర్నలిస్టులు అప్పులపాలైనట్లు తెలిపారు. తెలంగాణ ఉద్యమంలో పాల్గొని గుండెనోప్పితోమృతిచెందిన జర్నలిస్టు లక్ష్మారెడ్డి కుటుంబాన్ని ఆదుకోవాలని కోరారు. తెలంగాణ ప్రభుత్వం అందించే పది లక్షల కుటుంబాలను అందచేయాలని కోరారు. ఆనంతరం సిద్దిపేట జర్నలిస్టు రంగాచారిపై అక్రమంగా నమోదు చేసిన కేసును ఎత్తివేయాలని సిద్దిపేట జర్నలిస్టులు మంత్రి వివేక్‌వెంకటస్వామికి వినతి పత్రం అందచేశారు. గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్మన్ దరిపల్లి చంద్రం. సిద్దిపేట కాంగ్రెస్ ఇంచార్జి పూజల హరికృష్ణ. కాంగ్రెస్ నాయకులు, జర్నలిస్టు యూనియన్ నేతలు తదితరులు పాల్గొన్నారు.

# లంచంతీసుకుంటూ ఎసిబి వలలో చిక్కిన చేర్యాల తహసీల్దార్



**ప్రజాపక్షం/చేర్యాల :** సిద్దిపేట జిల్లా చేర్యాల మండల తహసీల్దార్ కొర్ర దిలీప్ నాయక్ అవినీతి నిరోధక శాఖ (ఎసిబి) అధికారులకు చిక్కారు. ఆదివారం మధ్యాహ్నం సుమారు 2:40 గంటల సమయంలో తన కార్యాలయంలోనే ఫిర్యాదుదారుడి నుంచి 70 వేల రూపాయల లంచం డిమాండ్ చేసి స్వీకరిస్తుండగా ఎసిబి అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. మెదక్ రేంజ్ ఎసిబి డీఎస్పీ సుదర్శన్ తెలిపిన వివరాల ప్రకారం, నాగపురి గ్రామానికి చెందిన జమున కనకమ్మతో పాటుగా మరో 10 మంది పేర్లపై ఉన్న 30 గుంటల భూమికి సంబంధించిన 11 నాలా కన్వర్షన్ దరఖాస్తుల ఆమోదానికి 1.10లక్షలు డిమాండ్ చేసినట్లు, ఇందులో ఇప్పటికే 8 దరఖాస్తులు ఆమాదించిన అనంతరం, మిగిలిన వాటి ఆమోదానికి 70వేల రూపాయలు కోరినట్లు తెలిపారు. దింతో దిక్కుతోచని స్థితిలో ఎసిబిని ఆశ్రయించడంతో, బాదితులతో కలసి ఎసిబిఅధికారులు సోమవారం తహశీల్ధార్ కార్యాలయంలోనే తహశీల్ధార్ కొర్ర దిలీప్ నాయక్ ట్రాప్ నిర్వహించి, ఫిర్యాదుదారు నుంచి 70వేలు స్వీకరిస్తుండగా చేర్యాల మండల తహశీల్ధార్ కొర్ర దిలీప్ నాయక్‌ను అవినీతినిరోధక శాఖ (ఎసిబి) అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. అనంతరం రసాయన పరీక్షలు నిర్వహించి తహశీల్ధార్ కొర్ర దిలీప్ నాయక్‌ను హైద్రబాద్ నాంపల్లి ఎసిబి ప్రత్యేక కోర్టులో హాజరు పరచనునట్లు మెదక్ రేంజ్ ఎసిబిడీఎస్పీ సుదర్శన్ తెలిపారు. ఈ ఘటనతో రెవెన్యూ శాఖలో అవినీతిపై మరోసారి చర్చ మొదలైంది. చేర్యాల మండలంతో పాటుగా, ఉమ్మడి మద్దూరు, ధూల్మిట్ట, కొమురవెల్లి మండలాల్లో కూడ ఇలాంటి అక్రమాలు జరుగుతున్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయని పలువురు పేర్కొంటున్నారు. ఈ వ్యవహారాలపై కూడా సమగ్ర విచారణ జరిపి, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. అలాగే ఎవరైనా ప్రభుత్వ ఉధ్యోగి లంచం అడిగిన సందర్భంలో చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడానికి ప్రజలు ఎసిబి అధికారులకు టోల్ ఫ్రీ నెంబర్ 1064ను, వాట్సాప్ నెంబర్ 9440446106, ఫేస్‌బుక్ Telangana ACB, ఎక్స్ (ట్విటర్) @TelanganaACB ద్వారా సంప్రదించాలని అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా అలా అవినీతి అధికారులను పట్టించిన వ్యక్తుల పేర్లను వారిపూర్తి వివరాలను గోప్యంగా ఉంచుతామని ఎసిబి అధికారులు తెలిపారు.

# ప్రజల ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలి

వరంగల్ పోలీస్ కమిషనర్
శ్వేత, ఐపిఎస్




**ప్రజాపక్షం/వరంగల్ క్రైమ్ :** పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రతి ఫిర్యాదుపై అధికారులు, సిబ్బంది వెంటనే స్పందించి ప్రజలకు సత్వర న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేత, ఐపిఎస్ ఆదేశించారు. వరంగల్ పోలీస్ కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన అనంతరం సోమవారం ఆమె తొలిసారిగా హనుమకొండ పోలీస్ స్టేషన్‌ను సందర్శించారు. పోలీస్ స్టేషన్‌కు చేరుకున్న కమిషనర్ ముందుగా స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. అనంతరం వివిధ కేసుల్లో స్వాధీనం చేసుకున్న వాహనాలను తనిఖీ చేసి, వాటి స్వాధీనానికి గల కారణాలు, కేసుల పురోగతి గురించి సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు.తదుపరి పోలీస్ స్టేషన్‌లో నిర్వహిస్తున్న రికార్డులు, కేసు నమోదులు, ఇతర పరిపాలనా అంశాలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ, పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రతి ఫిర్యాదుదారునితో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని, అందిన ప్రతి ఫిర్యాదును వెంటనే నమోదు చేసి రసీదు అందజేయాలని సూచించారు. ఫిర్యాదు చేసిన వెంటనే పోలీసులు స్పందించారనే నమ్మకం ప్రజల్లో కలిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారులను అనవసరంగా ఎక్కువసేపు వేచి ఉండే పరిస్థితి రాకుండా చూడాలని, ముఖ్యంగా రాత్రి వేళల్లో వచ్చే అత్యవసర ఫిర్యాదుల విషయంలో విధుల్లో ఉన్న సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరించి, వెంటనే స్టేషన్ అధికారులకు సమాచారం అందించి తక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు.అలాగే శాఖాపరమైన సమస్యలకు సంబంధించిన ఫిర్యాదులను ఇకపై పూర్తిగా ఆన్‌లైన్ విధానంలోనే సమర్పించాలని, వాటి పరిష్కార ప్రక్రియను స్టేషన్ అడ్మిన్ ఎస్ఐ పర్యవేక్షించి, బాధ్యతాయుతంగా నిర్వహించాలని కమిషనర్ స్పష్టం చేశారు.ఈ తనిఖీలో సెంట్రల్ జోన్ డీసీపీ దారా కవిత, ఏసీపీలు నర్సింహారావు, సత్యనారాయణ, హనుమకొండ పోలీస్ స్టేషన్ ఎస్ఐలు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## అక్షరాస్యతపై అవగాహన

**ప్రజాపక్షం/వెంకటాపూర్ :** మండలంలోని నల్లగుంట గ్రామంలో సోమవారం వరంగల్ డిసిసి బ్యాంక్, ములుగు శాఖ, వెంకటాపూర్ పిఎసిఎస్ ఆధ్వర్యంలో, నాబార్డ్ వారి ఆర్థిక సహకారంతో ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కల్పించారు. ముఖ్య అతిథులుగా గ్రామ సర్పంచ్ భూక్య శ్రీదేవి శంకర్ హాజరై మాట్లాడుతూ డిసిసి బ్యాంక్ సేవలు వినియోగించుకోవాల్సిందిగా తెలియజేశారు. బ్రాంచ్ ఫీల్డ్ ఆఫీసర్ కార్తీక్ రెడ్డి ప్రజలకు బ్యాంక్ ఖాతా,పొదుపు, ఫిక్స్‌డ్ డిపాజిట్ ప్రాముఖ్యత, పిఎంజెజెబివై (ప్రధాన మంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన), పిఎంఎస్‌బివై (ప్రధాన మంత్రి సురక్షా బీమా యోజన), కేవైసీ, రీ కేవైసీ, అలాగే బ్యాంకు ద్వారా అందిస్తున్న వివిధ రకాల రుణ సౌకర్యాల గురించి వివరంగా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబర్ తంగళ్ళపల్లి శ్రీధర్, పిఎసిఎస్ సిబ్బంది యాట లింగయ్య, కోటయ్య గ్రామస్తులు నరసింహారెడ్డి, మేర్గు మల్లయ్య, బుర్ర అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు నడికూడ సబ్ స్టేషన్‌లో విద్యుత్ వినియోగదారుల సదస్సు

**ప్రజాపక్షం/నడికూడ :** నడికూడ మండలంలోని నడికూడ సబ్ స్టేషన్ కార్యాలయ ఆవరణలో మంగళవారం పరకాల టౌన్,రూరల్, శాయంపేట, ఆత్మకూరు, దామెర సెక్షన్స్ విద్యుత్ వినియోగదారుల లోకల్ కోర్టు ఏర్పాటు చేసినట్లు టిజిఎన్పిడిసిఎల్ విద్యుత్ వినియోగదారుల ఫోరం చైర్మన్ నాగ ప్రసాద్ తెలిపారు.ఈ లోకల్ కోర్టుల్లో విద్యుత్ పునరుద్ధరణ, కాలిపోయిన ట్రాన్స్‌ఫార్మర్ల మార్పులు,వోల్టేజ్ హెచ్చు తగ్గులు, డిస్ట్రిబ్యూషన్ సిస్టం పెంపుదల, లోపాలు ఉన్న మీటర్ల మార్పడం, సరఫరా సమస్యలు మొదలగు, అదనపు లోడ్ క్రమబద్ధీకరణ, సర్వీస్ పేరు మార్పు, వాడకానికన్నా హెచ్చు మొత్తంలో గల బిల్లులు,కేటగిరి మార్పు, సర్వీస్ రద్దు మొదలగు వాటికి సంబంధించి విద్యుత్ వినియోగదారులు వ్రాతపూర్వకంగా తమ ఫిర్యాదులు అందించవచ్చునని, ఈ ఫిర్యాదులు ఉదయం 10.30 గంటల నుండి మధ్యాహ్నం 1.00 వరకు స్వీకరించబడునని తెలిపారు. విద్యుత్ వినియోగదారులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.

## మీడియా పాయింట్ అధ్యక్షుడికి సన్మానం

**ప్రజాపక్షం/హసన్ పర్తి :** గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 65 డివిజన్ కేంద్రంలో సోమవారం వాకర్స్ అసోసియేషన్( పెద్ద చెరువు కట్ట వాకర్స్)నూతనంగా ఎన్నిక కాబడిన హసన్ పర్తి మీడియా పాయింట్ అధ్యక్షుడు ఎలుక రాజు సదానందం,హసన్ పర్తి చేనేత సహకార సంఘం అధ్యక్షుడిగా ఎన్నికైన మాటేటి భాస్కర్ లను శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. వాకర్ అసోసియేషన్ అధ్యక్షుడు అరెల్లి వెంకటస్వామి కార్యదర్శి పరుష సతీష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సన్మాన కార్యక్రమంలో గౌరవ అధ్యక్షుడు ఆకుతోట రమేష్, కోశాధికారి కోడెల మురళి ,వాకర్స్ సభ్యులు దాడి సాంబయ్య, జ్ఞానేశ్వర్, జన్ను రవి, గరిగె వెంకటేశ్వర్లు , కోడెల రాజు , తాళ్లపల్లి మధు , పోలం కుమార్, ఎలక్ట్రీషన్ వెంకన్న, ఎస్ట్రి సాంబయ్య, ఎర్ర సుధాకర్, వెలిగేటి విజేందర్ రెడ్డి ,చీరాల రవీందర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మీడియా పాయింట్ అధ్యక్షుడు సదానందం మాట్లాడుతూ హసన్ పర్తి వాకర్స్ ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి తన వంతు సహాయ సహకారాలు అందజేస్తానని హామీ ఇచ్చాడు. సన్మాన గ్రహీతలు హసన్ పర్తి వాకర్స్ అసోసియేషన్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

## జగ్‌జీవన్ రామ్ స్ఫూర్తితో దళిత బహుజన పోరాటాలు

**ప్రజాపక్షం/కేయూ క్యాంపస్ :** దేశానికి స్వతంత్రం సిద్ధిస్తే దళిత బహుజనుల బతుకులు బాగుపడతాయని స్వాతంత్ర పోరాటంలో అతి చిన్న వయసులో పాల్గొన్న డాక్టర్ బాబు జగ్జీవన్ రావ్ 40 వ వర్ధంతి ని కాకతీయ యూనివర్సిటీలోని బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలవేసి పండ్లు పంపిణీ చేసి ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి నేదునూరి రాజమౌళి, శాంతి సంఘం వరంగల్ జిల్లా కార్యదర్శి దొమ్మాటి ప్రవీణ్ కుమార్, డెమొక్రటిక్ స్టూడెంట్ అసోసియేషన్ రాష్ట్ర కన్వీనర్ కామగోని శ్రవణ్, పిడిఎస్ యు రాష్ట్ర నాయకులు దుర్గం సారయ్య మాట్లాడుతూ అంటరానితనం పోవాలని కుల వివక్షత పోవాలని సమానత్వం సామాజిక న్యాయం ఏర్పడాలని సేవా దృక్పథంతో దేశానికి సేవ చేసిన బాబు జగ్జీవన్ రావ్ నేటి తరానికి ఆదర్శమని తెలిపారు. 1986 జులై 6 అమరుడైన జగ్జీవన్ రామ్ రైతు కుటుంబం నుండి వచ్చి వ్యవసాయ శాఖ మంత్రిగా రైల్వే మంత్రిగా, 1977 నుండి 79 వరకు దేశ ఉప ప్రధానిగా పనిచేస్తూ దళిత బహుజనుల పక్షపాతిగా సేవలందించిన గొప్ప నేత అని పేర్కొన్నారు. 1934లో అణగారిన వర్గాల కొరకు సంఘం పెట్టిన సహస వీరుడు అని, ఆయన ఆశయాల కోసం దళిత బహుజనులు ముస్లిం మైనార్టీలు ప్రజాస్వామిక వాదులు ఐక్య పోరాటాలు చేయాలని అప్పుడే ఘనమైన నివాళులర్పించిన వాళ్లము అవుతామని తెలిపారు ఈ కార్యక్రమంలో దుస్స వెంకటేష్, బగ్గి రాజు, కన్నా, సిహెచ్ కిషన్ పాల్గొన్నారు.

## నర్సంపేట సొసైటీ డైరెక్టర్‌కు సన్మానం

**ప్రజాపక్షం/ నర్సంపేట :** నర్సంపేట సొసైటీ డైరెక్టర్‌గా ఇటీవల నియమితులైన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కీసరి వెంకటేశ్వర్లును నర్సంపేట మున్సిపల్ చైర్ పర్సన్ పెండెం శ్రీలక్ష్మి రామానంద్ శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎర్ర యాకుబ్ రెడ్డి, మాజీ ఎంపిటిసి కాట ప్రభాకర్, మాజీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడుబండి రమేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కీసరి నరేందర్, కొలువుల వెంకటేశ్వర్లు, ముద్రబోయిన రాజు, కాట అఖిల్, స్వామిశెట్టి శేఖర్, కాట రాహుల్, నల్లగొండ వంశీ, కొలువుల ఎల్లయ్య, కొలువుల స్వామి, గుండు రవిరాజ్, బన్నే గణపతి, గుడికందుల శీను, అపరాధపు సుమలత, అందె వినోద, తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్తలు పాటించాలి

సామాజికవేత్త నిమ్మల శ్రీనివాస్

**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** వర్షాకాలం ప్రారంభమైన నేపథ్యంలో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశాలు ఉన్నందున ప్రజలందరూ త్రాగే నీరు, ఆహారం, వ్యక్తిగత పరిశుభ్రత విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహించాలని సామాజిక వేత్త నిమ్మల శ్రీనివాస్ కోరారు. వర్షాకాలంలో కలుషిత నీటి వల్ల విరేచనాలు, టైఫాయిడ్, కామెర్లు వంటి వ్యాధులు, దోమల ద్వారా డెంగ్యూ, మలేరియా, చికున్‌గున్యా వంటి వ్యాధులు వేగంగా వ్యాపించే అవకాశం ఉంటుందని తెలిపారు. తాగునీటిని తప్పనిసరిగా మరిగించి చల్లార్చిన తర్వాత లేదా శుద్ధి చేసిన నీటినే ఉపయోగించాలని సూచించారు. ముఖ్యంగా చిన్నారుల ఆరోగ్యం విషయంలో తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని కోరారు. పిల్లలకు బయట విక్రయించే అపరిశుభ్రమైన, చల్లారిన ఆహార పదార్థాలు ఇవ్వకుండా ఇంట్లో తాజాగా తయారు చేసిన వేడివేడి ఆహారాన్ని అందించాలని సూచించారు. పాలు, గుడ్లు, పప్పుధాన్యాలు, ఆకుకూరలు, కూరగాయలు, సీజనల్ పండ్లు వంటి పోషకాహారాన్ని ప్రతిరోజూ అందించడం ద్వారా రోగనిరోధక శక్తి పెరుగుతుందని తెలిపారు.ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలని, దోమల నివారణకు అవసరమైన చర్యలు చేపట్టాలని, చెత్తాచెదారాన్ని ఎప్పటికప్పుడు తొలగించాలని సూచించారు. భోజనానికి ముందు, మరుగుదొడ్డి ఉపయోగించిన తర్వాత సబ్బుతో చేతులు కడుక్కోవడం, ఆహార పదార్థాలను మూతపెట్టి ఉంచడం, వీధి ఆహారాన్ని సాధ్యమైనంత వరకు నివారించడం వంటి జాగ్రత్తలు ప్రతి ఒక్కరూ పాటించాలని అన్నారు.జ్వరం, విరేచనాలు, వాంతులు, తీవ్రమైన దగ్గు లేదా ఇతర అనారోగ్య లక్షణాలు కనిపించిన వెంటనే స్వయంగా మందులు వాడకుండా సమీప ప్రభుత్వ ఆసుపత్రి లేదా అర్హత కలిగిన వైద్యుడిని సంప్రదించాలని విజ్ఞప్తి చేశారు.వర్షాకాలంలో ప్రజలందరూ అప్రమత్తంగా ఉంటూ పరిశుభ్రమైన తాగునీరు, సురక్షితమైన ఆహారం, పోషకాహారం, వ్యక్తిగత పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇస్తే సీజనల్ వ్యాధులను చాలా వరకు నివారించవచ్చని సామాజికవేత్త నిమ్మల శ్రీనివాస్ పేర్కొన్నారు.

# జిడబ్ల్యుఎంసిలో వేధింపుల ఘటనపై విచారణ

**ప్రజాపక్షం/వరంగల్ టౌన్ :** గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఇన్‌వార్డ్ , హౌస్ వార్డ్ విభాగంలో విధులు నిర్వహిస్తున్న ఇన్‌వార్డ్ క్లర్క్ మోటం శృతిపై జరిగిన మానసిక వేధింపులు, అవమానకర ప్రవర్తన, ఆమె ఆత్మగౌరవాన్ని దెబ్బతీసిన ఘటనపై పూర్తి స్థాయి విచారణ జరిపి, బాధ్యులైన సహోద్యోగి మర్రి చందన (అటెండర్), సూపరింటెండెంట్ రావుల ఆనంద్ పై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ స్టాఫ్, కాంట్రాక్ట్ ఔట్‌సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసి అనుబంధ సంస్థ) హనుమకొండ,వరంగల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్‌కు గ్రీవెన్స్ కార్యక్రమంలో వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా యూనియన్ నాయకులు మాట్లాడుతూ, 2026 జూన్ 29న జరిగిన ఘటనను తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. విధి నిర్వహణలో ఉన్న ఉద్యోగులపై ఎలాంటి మానసిక వేధింపులు, అవమానకర ప్రవర్తన లేదా బెదిరింపులు జరగకుండా తగిన చర్యలు తీసుకోవాలని, ఉద్యోగులకు భద్రత కల్పించి వారి హక్కులను పరిరక్షించాలని కమిషనర్‌ను కోరారు.అదేవిధంగా, బాధిత ఉద్యోగిని సమస్యను వెంటనే పరిశీలించి, నిష్పాక్షికంగా విచారణ జరిపి, వాస్తవాలను వెలికితీసి, బాధ్యులపై శాఖాపరమైన చర్యలు తీసుకుని బాధితురాలికి న్యాయం చేయాలని యూనియన్ విజ్ఞప్తి చేసింది.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ స్టాఫ్ కాంట్రాక్ట్ ఔట్‌సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసి అనుబంధ సంస్థ) జిల్లా అధ్యక్షుడు వేల్పుల సారంగపాణి యాదవ్, జిల్లా ప్రధాన కార్యదర్శి ధర్మరాజు, జిల్లా సహాయ కార్యదర్శి బొక్క ఏలియా, ఉపాధ్యక్షుడు దామెర రాజు, కోశాధికారి ఎ. ఎల్లస్వామితో పాటు ఇతర సంఘ నాయకులు పాల్గొన్నారు.

# మత్స్య కారుల సమస్యలు పరిష్కరించాలి

టిఎంకెఎంకెఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి
గొడుగు వెంకట్ డిమాండ్



**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** రాష్ట్ర ప్రభుత్వం 2026–27 సంవత్సరం ఉచిత చేప రొయ్యపిల్లల కొనుగోలుకు ప్రతి మత్స్యసొసైటీ ఖాతాలో నగదు జమచేయాలని, గత 12 సంవత్సరాలుగా పెండింగ్ లో ఉన్న 986 ఎక్స్ గ్రేషియో కేసులకు వెంటనే నగదు కేటాయించి ఆ కుటుంబాలను ఆదుకొవాలని డిమాండ్ చేస్తూ సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు తెలంగాణ మత్స్య కార్మిక సంఘం ధర్నా నిర్వహించి, జిల్లా కలెక్టర్ కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ ధర్నా లో టిఎంకెఎంకెఎస్ హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి గొడుగు వెంకట్ మాట్లాడుతూ సొసైటీలలో సభ్యత్వం లేకుండా మరొక 5 లక్షల మంది మత్స్య వృత్తిలో ఉన్నారని,మత్స్య సంపద ఉత్పత్తికి రాష్ట్రంలో కావాల్సినన్ని జల వనరులు పుష్కలంగా ఉన్నాయి, కానీ రాష్ట్ర మత్స్య శాఖ వద్ద సరైన ప్రణాళిక లేకపోవడం, ప్రభుత్వం బడ్జెట్ కేటాయింపులో చాలా చిన్న చూపు చూడడం, పాలకులు మత్స్యశాఖ రాష్ట్ర ఉన్నత అధికారులు మత్స్యకార సంఘాలను మత్స్యకార సొసైటీలను మత్స్య పరిశ్రమ అభివృద్ధిలో భాగస్వామ్యం చేయకపోవడం వలన తగినంత అభివృద్ధి సాధించడం లేదన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతి సంవత్సరం బడ్జెట్లో బడా పెట్టుబడిదారులకు సంపన్న వర్గాలకు లక్షల కోట్ల రూపాయలు రాయితీలు ఇచ్చి వారి ప్రయోజనాలను కాపాడుతున్నారని విమర్శించారు. మత్స్యకారులు ప్రాణాలను లెక్కచేయకుండా కోట్లాదిమంది ప్రజలకు మంచి పోషక ఆహారాన్ని దేశానికి, రాష్ట్రానికి అందిస్తూ వేల కోట్ల రూపాయలు సంపాదించి పెడుతున్న మత్స్యకారులకు బడ్జెట్ కేటాయింపుల్లో న్యాయంగా రావాల్సిన వాటా దక్కటం లేదని, 2026–27 సంవత్సరం రాష్ట్ర ప్రభుత్వ బడ్జెట్ కేటాయింపుల్లో పెండింగ్ ఎక్స్ గ్రేషియోకు చెల్లించాల్సిన 50 కోట్ల రూపాయలు ఈ బడ్జెట్లో నిధులు కేటాయించలేదు. దేశానికి రాష్ట్రానికి ప్రతి ఏడాది వేలకోట్ల విదేశీ మరక ద్రవ్యం ఆదాయంగా మత్స్యకారులు సంపాదించి పెడుతున్నారు, కోట్లాదిమంది ప్రజలకు మంచి పౌష్టికాహారం అందిస్తున్నారని అన్నారు. గత 12 సంవత్సరాలుగా తెలంగాణ రాష్ట్రంలో 986 మంది మత్స్యకారులు చనిపోయి, ఆ కుటుంబాలు ఎక్స్‌గ్రేషియో రాకుండా ఉండి దిక్కుతోచని పరిస్థితిలో ఉన్నారని,మత్స్యకారులంటే ప్రభుత్వాలకు పాలకులకు అధికారులకు ఎంత చిన్నచూపు ఈ ఘటనను బట్టి మాకు అర్థం అవుతుందని,కావున మత్స్యకారులకు న్యాయం చేయాలని గొడుగు వెంకట్ డిమాండ్ చేసారు. ఈ ధర్నా అనంతరం జిల్లా కలెక్టర్ కు వినతి పత్రాన్ని అందచేయగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ ధర్నా కార్యక్రమంలో టిఎంకెఎంకెఎస్ హనుమకొండ జిల్లా అధ్యక్షులు నిమ్మల విజేందర్, రాష్ట్ర కమిటీ సభ్యులు జునాగరి దుర్గయ్య, జిల్లా కమిటీ సభ్యులు కట్ల నర్సింగరావు, బైరి రాజ్ కుమార్, కిన్నెర గోపి, పిల్లి శ్రీనివాస్, పిల్లి సారయ్య, బుర్రి సాంబమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

# ‘సర్’ ప్రక్రియను బిఎల్ఒలు సమర్ధవంతంగా నిర్వహించాలి

మున్సిపల్ చైర్ పర్సన్
పెండెం శ్రీలక్ష్మి రామానంద్



**ప్రజాపక్షం/ నర్సంపేట :** ప్రత్యేక ఓటరు జాబితా సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమాన్ని పకడ్బందీగా, పారదర్శకంగా పూర్తి చేయాలనే లక్ష్యంతో పని చేయాలనీ బిఎల్ఓలను నర్సంపేట మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీమతి పెండెం శ్రీలక్ష్మి రామానంద్ సూచించారు. సోమవారం 25వ వార్డులో ప్రత్యేక ఓటరు జాబితా సమగ్ర సవరణ ప్రక్రియపై వార్డు ఓటర్లకు ఎన్యూమరేషన్ పత్రాన్ని అందిస్తూ బిఎల్ఏలకు మార్గ నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ పెండెం శ్రీ లక్ష్మి రామానంద్ మాట్లాడుతూ ఎన్యుమరేషన్ ఫారాలను నిబంధనలకు అనుగుణంగా ఖచ్చితంగా పూర్తి చేయడం, ఓటర్ల వివరాలను ఎలాంటి పొరపాట్లు లేకుండా నమోదు చేయడం, అవసరమైన సవరణలు చేయడం, ప్రతి అర్హత కలిగిన ఓటరికి పూర్తి సహకారం అందించడం వంటి అంశాలపై బిఎల్ఏలకు సూచనలు చేశారు. అలాగే ఎస్ఐఆర్ ప్రక్రియను వేగవంతంగా పారదర్శకంగా పూర్తి చేయాలని ప్రతి ఓటరు హక్కు పరిరక్షణలో అప్రమత్తంగా వ్యవహరిస్తూ బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలనిసూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎర్ర యాకుబ్ రెడ్డి, మాజీ ఎంపిటిసి కాట ప్రభాకర్, సొసైటీ డైరెక్టర్ కీసరి వెంకటేశ్వర్లు, మాజీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బండి రమేష్, బిఎల్ఓ చింతల మౌనిక, కాంగ్రెస్ పార్టీ నాయకులు కీసరి నరేందర్, సిలువేరు కిరణ్, కొలువుల వెంకటేశ్వర్లు, సిలువేరు రవీందర్, చింతల కార్తీక్ రెడ్డి, ఎర్రబెల్లి రమేష్, కీసరి రాజీవ్, తదితరులు పాల్గొన్నారు..

## ‘సర్’ స్పెషల్ డ్రైవ్‌ను ప్రారంభించిన సర్పంచ్

**ప్రజాపక్షం/కొడకండ్ల:** ఓటు హక్కును కాపాడుకుందామని, ఎన్నికల సంఘం చేపడుతున్న ఎస్ఐఆర్ ప్రక్రియలో ప్రజలు అందరు పాల్గొని ఓటు హక్కును కాపాడుకోవాలని కొడకండ్ల సర్పంచ్ దూలం మమత సతీష్ గౌడ్ కోరారు. సోమవారం మండల కేంద్రంలోని గ్రామ పంచాయితి ఆవరణలో ఎస్ఐఆర్ కోసం స్పెషల్ డ్రైవ్ కార్యక్రమాన్ని ఎన్నికల అదికారులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బీఎల్వోలు ఎస్ఐఆర్‌ను విజయవంతం చేయడం కోసం అహర్నిశలు కృషి చేస్తున్నారని వారి సేవలు కొనియాడారు. స్థానికంగ నివాసం లేకుండా వలసపోయిన వారు బంధుమిత్రుల ద్వారా బిఎల్ఒకు సమాచారం అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆర్ఐ అశోక్, జిపికార్యదర్శి ఆంజనేయులు, జిపిఒ రమేష్, బిఎల్ఒలు, తదితరులు పాల్గొన్నారు.

## యువత స్వయం ఉపాధి వైపు అడుగులు వెయ్యాలి

**ప్రజాపక్షం/నల్లబెల్లి :**గ్రామీణ ప్రాంతంలోని యువత స్వయం ఉపాధి వైపు అడుగులు వేసి ఆర్థింగా ఎదుగాలని వరంగల్ జిల్లా నల్లబెల్లి మండల బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు బానోతు సారంగపాణి అన్నారు . సోమవారం నల్లబెల్లి మండల కేంద్రాంలో లెంకాలపల్లి గ్రామానికి చెందిన మామిళ్లపెల్లి రాజు ఏర్పాటు చేసుకున్న సంగం డైరి ,ఆర్ఆర్ మిల్క్ పార్లర్‌ను ప్రారంభించారు . ఈసందర్భంగా బానోతు సారంగపాణి మాట్లాడుతూ యువత ప్రభుత్వాలు కల్పించే ఉధ్యోగాల వైపు చూడకుండా చిన్న చిన్న వ్యాపారలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు . యువకులు కుటిర పరిశ్రమల వైపు రావడం మంచి శుభాపరినామని సంతోషాన్ని వ్యక్తం చేశారు . ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి కక్కెర్ల శ్రీనివాస్‌గౌడ్ ,నల్లబెల్లి సర్పంచు నాగెల్లి జ్యోతి ప్రకాష్ ,లెంకాపలి సర్పంచు కస్తూరి విజయలక్ష్మి రవిందర్ ,బిఆర్ఎస్ పార్టీ నాయకలు గన్నెబోయిన చేరాలు ,నానబోయిన రాజారాం ,పప్పు శంకర్ ,క్యాతం శ్రీనివాస్ ,నాగవల్లి శ్రీనివాస్ ,పప్పు రేణుకుమార్ ,మేడిపల్లి రాజు ,వైనాల మధు తదితరులు పాల్గోన్నారు .

## ప్రతీ ఒక్కరికీ ఓటు హక్కు కల్పించడమే లక్ష్యం



**ప్రజాపక్షం/భూపాలపల్లి :** అర్హులైన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించడమే ఎస్ఐఆర్ లక్ష్యం అని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. స్పెషల్ ఇంటెన్సివ్ కార్యక్రమంలో భాగంగా సోమవారం బిఎల్ఓ సదయ్య, సూపర్ వైజర్ జితేందర్ క్యాంపు కార్యాలయంలో జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్ శర్మకు ఎన్యూమరేషన్ ఫారాలు అందచేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్ శర్మ పోలింగ్ కేంద్రం 79 లో ఓటు హక్కు నమోదు చేసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ, జిల్లాలో ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ వేగంగా కొనసాగుతోందని తెలిపారు. క్షేత్రస్థాయిలో ఓటర్ల నమోదు, మార్పులు చేర్పులకు సంబంధించి ఓటర్ల నుండి సేకరించిన ఎన్యూమరేషన్ ఫారాలను ఆన్లైన్ ప్రక్రియ పూర్తి చేయాలని సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించడమే లక్ష్యం కేంద్ర ఎన్నికల సంగం ప్రత్యేక ఓటర్ల సవరణ కార్యక్రమం చేపట్టడం జరిగిందని తెలిపారు. బూత్ స్థాయి అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి నూతన ఓటర్ల నమోదు, మరణించిన ఓటరు పేర్లు తొలగింపు, చిరునామా మార్పులు వంటి వివరాలను పకడ్బందీగా సేకరిస్తున్నారని ప్రజలు సహకరించాలని సూచించారు. ఈ ఎన్యూమరేషన్ ప్రక్రియను వంద శాతం విజయవంతం చేయాలని, ఎలాంటి తప్పులు లేకుండా పారదర్శకంగా ఓటర్ల జాబితాను సిద్ధం చేయాలని ఆయన అధికారులకు సూచించారు.

## బషీరుద్దీన్ జీవితం నేటి యువతరానికి ఆదర్శం

**ప్రజాపక్షం/కొడకండ్ల:** కొడకండ్ల గ్రామానికి చెందిన కవి, రచయిత, విభిన్న కళల నిపుణుడు ఎండీ బషీరుద్దీన్ నేటి యువతరానికి ఆదర్శ ప్రాయులు అని కొడకండ్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ధరావత్ సురేష్ నాయక్ అన్నారు. సోమవారం బషీరుద్దీన్ (104) మృతిచెందగా ఆయన పార్థీవదేహాన్ని కొడకండ్ల సర్పంచ్ దూలం మమత సతీష్ గౌడ్‌తో కలిసి సందర్శించి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కవిగా రచయితగా ఖాజీగా ఎన్నో సేవలు చేసిన బషీరుద్దీన్ మృతిచెందడం బాధాకరమన్నారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను మాజీ ఎంపిటిసి నసీరుద్దీన్, ఉప సర్పంచ్ ఎండీ షన్నా, జహీరుద్దీన్, ఇతర కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## దేవాలయం పేరుతో ఇసుక దందా

లారీలను అడ్డుకున్న బిఆర్ఎస్ నాయకులు * ప్రైవేట్‌కు సరఫరా చేస్తున్న ఇసుక



**ప్రజాపక్షం/టేకుమట్ల:** మండలం బుర్గపెల్లి గ్రామంలోని మానేరు వాగులో జరుగుతున్న అక్రమ ఇసుక రవాణాను భూపాలపల్లి మాజీ ఎమ్మేల్యే గండ్ర వెంకట రమణారెడ్డి అడ్డుకున్నారు.ప్రజాప్రతినిధులు,ప్రజల నుంచి అందిన సమాచారం మేరకు సంఘటన స్థలానికి బిఆర్ఎస్ నేతలతో ఆయాన చేరుకోని కొడవటంచ శ్రీ లక్ష్మి నరసింహ స్వామి దేవాలయ అభివృద్ధి పేరుతో అనుమతులు లేకుండా ఇసుక భారీగా తరలిస్తున్న లారీలను నిలిపివేసి సంబంధిత అధికారులను ప్రశ్నించారు.ఈ సందర్బంగా మాజీ ఎమ్మేల్యే గండ్ర వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ ఆలయ అభివృద్ధి పేరుతో వాగు నుంచి అక్రమంగా ఇసుకను ప్రైవేట్ కాంట్రాక్టర్లకు కమిషన్ల కోసం తరలించడం సరికాదన్నారు.ఇసుక తవ్వకాలు ఎవరి అనుమతితో జరుగుతున్నాయో తహసీల్దార్,సీఐ,ఎస్సై ప్రజలకు సమాధానం చెప్పాలని డామాండ్ చేశారు.అనుమతులు లేకుండా భారీగా ఇసుక రవాణా జరుగుతున్నప్పటికి అధికారులు పట్టించుకోకపోవడం దురదుష్టకరం అని విమర్శించారు.అధికారుల నిర్లక్ష్యం కారణంగానే ఇసుక మాఫియా విచ్చల విడిగా వ్యవహరిస్తూన్నారని అరోపించారు.అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న వారిపై వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని ,ఇసుక తరలిస్తున్న లారీలను సీజ్ చేసి భాద్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆయాన డిమాండ్ చేశారు.ప్రజా సంపదను కొల్లగొట్టే అక్రమ ఇసుక దందాను బిఆర్ఎస్ పార్టీ సహించదని స్పష్టం చేశారు.ఆక్రమ ఇసుకను అధికారులు పూర్తిగా అరికట్టాలని లేని పక్షంలో బిఆర్ఎస్ పార్టీ తరుపున పెద్ద ఎత్తున ఉద్యమం చెపడుతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో చిట్యాల,మొగుళ్లపల్లి,టేగుళ్లపల్లి బిఆర్ఎస్ మండల అధ్యక్షులు,నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## డిసిసిఅధ్యక్షురాలిని కలిసిన వివిధ మండలాల నూతన కాంగ్రెస్ అధ్యక్షుడు



**ప్రజాపక్షం/జనగామ :** నూతనంగా నియమితులైన జనగామ పట్టణ, జనగామ, బచ్చన్నపేట, నర్మెట, తరిగొప్పుల మండలాల కాంగ్రెస్ అధ్యక్షుడు డిసిసి అధ్యక్షులు లకావత్ ధన్వంతి లక్ష్మి నారాయణ నాయక్‌ని మర్యాదపూర్వకంగా కలిసి తమ నియామకానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా టిపిసిసి, డిసిసి చేపట్టే ప్రతి కార్యక్రమాన్ని విజయవంతం చేసి జిల్లాలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తామన్నారు. అనంతరం యాదగిరి గుట్ట శ్రీలక్ష్మి నరసింహస్వామి దేవాలయ ట్రస్ట్ బోర్డ్ సభ్యుడిగా నూతనంగా నియమితులైన డా. లక్ష్మి నారాయణ నాయక్‌ని శాలువాతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనగామ పట్టణ అధ్యక్షులు దోర్నాల వెంకటేశ్వర్లు, జనగామ, తరిగొప్పుల, బచ్చన్నపేట, నర్మెట మండలాల అధ్యక్షులు గుండా శ్రీధర్ రెడ్డి, యాదగిరి, మసూద్, భిక్షపతి పాల్గొన్నారు.

## గూడూరులో సమగ్ర ఓటరు సర్వేకు వేగం

బూత్-25లో ఇంటింటికీ వెళ్లి
ఓటరు వివరాల సేకరణ



**ప్రజాపక్షం/గూడూరు;**గూడూరు మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ పరిధిలో బూత్ నంబర్ 25లో సమగ్ర ఓటరు సర్వే కార్యక్రమాన్ని అధికారులు ముమ్మరం చేశారు గూడూరు సర్పంచ్ వాంకుడోత్ సునీత కొమ్మాలునాయక్ ఆదేశాల మేరుకు నిర్వహించిన ఈకార్యమంలో ఇంటింటికీ వెళ్లి కుటుంబ సభ్యుల వివరాలను సేకరించి సర్వే జాబితా ఫారాలను కుటుంబ సభ్యులతో నింపించి స్వీకరించారు.ఈసర్వే ద్వారా ఓటరు జాబితాను మరింత పారదర్శకంగా ఖచ్చితంగా రూపోందించేందుకు అవసరమైన వివరాలను నమోదు చేశారు కార్యక్రమంలోబిఎల్ఒ అబ్బాస్ బిఎల్ఏ ఎలమందల శ్రీనువాస్ తదితరులు పాల్గొన్నారు.

## పెట్రోల్ ,డీజిల్, వంటగ్యాస్ ధరలు తగ్గించరా?

**ప్రజాపక్షం / వరంగల్:** అమెరికాకు ఇరాన్ తో శాంతి ఒప్పందం కుదిరి యుద్ధ వాతావరణం తొలగి అంతర్జాతీయంగా చమురు ధరలు గణనీయంగా తగ్గిన పెట్రోలు డీజిల్ వంట గ్యాస్ ధరలు తగ్గించకుండా పేద సామాన్య మధ్యతరగతి ప్రజలపై పెను భారాలను మోపుతున్న కేంద్ర ప్రభుత్వ విధానాలను భారతీయ ఖేత్ మజ్దూర్ యూనియన్ జాతీయ కార్యవర్గ సభ్యుడు తాటిపాముల వెంకట్రాములు తీవ్రంగా ఖండించారు. ఇజ్రాయిల్ అమెరికా దేశాలు దుర్బుద్ధితో ఇరాన్ పై దాడి చేసిన నేపథ్యంలో ఉద్రిక్త యుద్ధ వాతావరణం లో అనివార్యంగా క్రూడ్ ఆయిల్ ధరలు పెరిగిన నేపద్యంలో దేశంలో పెట్రోలు డీజిల్ వంట గ్యాస్ ధరలను చమురు సంస్థలు అంతులేకుండా పెంచడంతో అన్ని వర్గాల ప్రజలు పడుతున్న బాధలు వర్ణణాతీతమన్నారు. బ్యారెల్ క్రూడ్ ఆయిల్ ధర 114 డాలర్ల వరకు పెరుగగా పెట్రోలు లీటర్ 115 పైగా, డీజిల్ లీడర్ కు 103 కు పైగా వంట గ్యాస్ సిలిండర్ వెయ్యికి పైగా పెరగడంతో ప్రజలపై వేలాది కోట్ల భారం పడిందన్నారు. కేంద్ర ప్రభుత్వ బడా పెట్టుబడిదారీ విధానాలతో ప్రజలంతా అధిక ధరలు నిరుద్యోగంతో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న తరుణంలో పెట్రోలియం ఉత్పత్తుల ధరలు పెరగడంతో దాని ప్రభావం రవాణా రంగం పై పడి ఇతర నిత్య జీవితావసర వస్తువుల ధరలన్నీ చుక్కల నంటి ప్రజల బ్రతుకులు దుర్భరంగా మారి మూలిగే నక్కపై తాటి పండు పడ్డ చందంగా తయారైందన్నారు. అమెరికా ఇరాన్ మధ్యన శాంతి చర్చలు సఫలమై యుద్ధ వాతావరణ తొలగి పోయి అంతర్జాతీయంగా క్రూడ్ ఆయిల్ ధరలు బ్యారెల్ కు 114 డాలర్ల నుండి 67.72 డాలర్లకు తగ్గిన పెట్రోలు డీజిల్ వంటగ్యాస్ ధరలను తగ్గించకుండా ఇంకెంతకాలందోపిడి చేస్తారన్నారు. అంతర్జాతీయంగా పెరిగిన మరుక్షణమే ధరలు పెంచే చమురు సం స్థలు అంతర్జాతీయంగా తగ్గిన వెంటనే తగ్గించరా అని ప్రశ్నించారు. కార్పొరేట్ సంస్థలకు దోచిపెట్టే వి ధానా న్ని కేంద్ర ప్రభుత్వం వెంటనే విడనాలని, అంతర్జాతీయ ంగా తగ్గిన మేరకు పెట్రోలియం ఉత్పత్తుల ధరలు తగ్గించాలని లేనిచో ప్రజల ఆగ్రహానికి గురికావాల్సి వస్తుందని వెంకట్రాములు హెచ్చరించారు.

## ఇసుక అక్రమ రవాణా జరిగినట్టు నిరూపిస్తే దేనికైనా సిద్ధం

**ప్రజాపక్షం/టేకుమట్ల:**మండలం బుర్ణపల్లి లోని వాగులో అక్రమ ఇసుక జరుగుతుందని మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి అడ్డుకున్నట్టు వాళ్లు చెప్పుకుంటున్న ప్రచారం తప్పని మండల కాంగ్రెస్ పక్షాన తీవ్రంగా ఖండుస్తున్నాం కొడవటంచ గుడి నిర్మాణం కోసం అనుమతులతో ఇసుక తీసుక వెళ్తుంటే అభివృద్ధి చూసి ఓర్వలేక అడుడ్కోని రాజకీయ పభం గడుపుకోవాలని చూడడం దుర్మర్గం అని సతీష్ గౌడ్ అన్నారు. ఈ సందర్బంగా మండల అధ్యక్షుడు కొటగిరి సతీష్ గౌడ్ మాట్లాడుతూ గండ్ర వెంకటరమణారెడ్డి ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో వెంకట్రావ్‌పల్లి (బి),కాల్వపల్లి లో ఇసుకను కమిషన్లకు కక్కృతీ పడి ఇసుక క్వారీలను ఏర్పటు చేసి ఈ ప్రాంతాన్ని ఎడారిగా మార్చే ప్రయాత్నం చేస్తే అడ్డుకున్న నాయకుడు గండ్ర సత్తన్న ,కాంగ్రెస్ పార్టీ నాయకులం అని ఈ సందర్బంగా గుర్తుచుస్తున్నాం అని అన్నారు.అక్రమ ఇసుక,పెట్రోల్,కలప రవాణా కేరఫ్‌కు అడ్రస్ గండ్ర వెంకటరమణారెడ్డి అని అన్నారు .ఈ కార్యక్రమంలో సర్పంచులు పెరుమాండ్ల మొగిలి,నేరెళ్ల రామకృష్ణ,నాంపెల్లి వీరేషం,తోట సాగర్,పోన్నం సాంబయ్య,అంబాల కిరణ్,కుర్రె మల్లయ్య, కాంగ్రెస్ నాయకులు సట్ల కొంరయ్య,బండి రవిందర్,చింతలపెల్లి స్వామిరావు,రాజయ్య,మల్లేష్ తదితరులు పాల్గోన్నారు.

## శ్యాంప్రసాద్ ముఖర్జీ ఆశయాలు నేటి తరానికి ఆదర్శం

**ప్రజాపక్షం/నర్సింహులపేట:** శ్యాంప్రసాద్ ముఖర్జీ ఆశయాలు నేటి తరానికి ఆదర్శమని భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షలు సూరబోయిన సతీష్ అన్నారు.సోమవారం మండల కేంద్రంలో డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ 125వ జయంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాలవేసి నివాలిలర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ దేశభక్తి,జాతీయ సమైక్యత.ప్రజాసేవ పట్ల అపారమైన అంకిత భావంతో పనిచేసిన మహానీయుడని కొనియాడారు.ఒకే దేశంలో రెండు రాజ్యంగాలు,ఇద్దరు ప్రధానలు, రెండు జెండాలు ఉండరాదు అనే ఆయన సంకల్పం దేశ సమైక్యతకు చిరస్థాయిగా నిలిచిందని చెప్పారు.ఆయన ఆశయాలను,సిద్ధాంతాలను ప్రతి కార్యకర్త ఆదర్శంగా తీసుకుని దేశాభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుల సత్యనారాయణరెడ్డి,మెరుగు యాకయ్య, శారద,బానోతు రమేష్,ఉమేష్ పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి సహాయం



**ప్రజాపక్షం / నల్లబెల్లి:** గత కొద్ది రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందిన వరంగల్ జిల్లా నల్లబెల్లి మండల కేంద్రానికి చెందిన జన్ను స్వరూప కుటుంబానికి అంబేద్కర్ సేవా సమితి ఆధ్వర్యంలో 50 కేజీల బియ్యం అందించినట్లు వ్యవస్థాపక అధ్యక్షుడు కనకం ప్రణీత్ చెప్పారు . ఈ కార్యక్రమంలో కనకం అనిల్ ,నాగెల్లి సుమన్ ,కనకం మహేష్ ,తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులు అధిక ప్రాధాన్యతతో పరిష్కారం

### జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

**ప్రజాపక్షం/భూపాలపల్లి :** ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి వచ్చిన దరఖాస్తులను అధికారులు అత్యంత ప్రాధాన్యతగా తీసుకుని పరిష్కరించేందుకు తగిన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశించారు. సోమవారం ఐడిఓసి కార్యాలయపు సమావేశపు హాలులో అన్ని శాఖల అధికారులతో కలిసి కలెక్టర్ ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల సమస్యలను ఆయన స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వివిధ సమస్యలపై ప్రజల నుండి 112 దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజావాణిలో వచ్చే ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించాలని అధికారులను ఆదేశించారు. నిర్లక్ష్యం వహించకుండా నిబంధనల ప్రకారం పరిష్కరించడానికి చర్యలు తీసుకోవాలని తెలిపారు. క్షేత్రస్థాయిలో పరిశీలించాల్సిన దరఖాస్తులపై త్వరితగతిన నివేదికలు రూపొందించి సమస్యలను పరిష్కరించాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి , డిఆర్వో వసంత కుమారి, శిక్షణా డిప్యూటీ కలెక్టర్ నవీన్ రెడ్డి, అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బాలికల సర్వతోముఖాభివృద్ధికి యంగ్ ఇండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎక్సలెన్స్

### జిల్లా విద్యాశాఖాధికారి సత్యనారాయణ మూర్తి



**ప్రజాపక్షం/మహబూబాబాద్:** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన యంగ్ ఇండియా ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఎక్సలెన్స్ (వైఏఏఓఈ) లో ప్రవేశాల కోసం దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు మహబూబాబాద్ జిల్లా విద్యాశాఖాధికారి శ్రీ సత్యనారాయణమూర్తి, జిఇసిఓవై గాయత్రి సంయుక్తంగా ఒక ప్రకటనలో తెలిపారు.ప్రభుత్వ కస్తూర్బా పాఠశాలల్లో చదువుతున్న ప్రతిభావంతులైన 6వ తరగతి విద్యార్థినులకు నాణ్యమైన విద్య, ఆధునిక వసతులు, సమగ్ర వ్యక్తిత్వ వికాసం, క్రీడలు, సాంకేతిక విద్య, కమ్యూనికేషన్ నైపుణ్యాలు, నాయకత్వ లక్షణాల అభివృద్ధి లక్ష్యంగా యంగ్ ఇండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటు చేయబడిందని తెలిపారు.2026–27 విద్యా సంవత్సరానికి 6వ తరగతి ప్రవేశాల కోసం ఈనెల 12న నిర్వహించే ప్రవేశ పరీక్షకు కేజీబీవీ లో ఆరవ తరగతి చదువుతున్న విద్యార్థినులు తప్పనిసరిగా దరఖాస్తు చే సుకోవాలని సూచించారు. జిల్లాలోని కస్తూర్బా గాంధీ బా లికల విద్యాలయాల్లో అర్హులైన విద్యార్థినులను గుర్తించి దరఖాస్తు ప్రక్రియను విజయవంతం చేయాలని కోరారు.జిల్లాలో మహబూబాబాద్‌లో కెజిబివిలో నీట్, గూడూరు కెజిబివిలో ఐఐటి, బయ్యారంలో కెజిబివిలో క్లాట్ కోర్సులకు అవకాశం కల్పించినట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రతి అర్హత కలిగిన 6వ తరగతి బాలిక సద్వినియోగం చేసుకుని ఉన్నత విద్యాభ్యాసానికి బాటలు వేసుకోవాలని తెలిపారు. ప్రవేశాలకు సంబంధించిన వివరాల కోసం మీ మండలం కెజిబి వి ల్లో సంప్రదించండి.

## ముఖర్జీ ఆశయాలు దేశ సమైక్యతకు మార్గదర్శకం

### బిజెపి నాయకులు



**ప్రజాపక్షం/గూడూరు;**భారతీయ జనతా పార్టీ సిద్ధాంతాల రూపకర్తల్లో ఒకరైన డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ 125 వ జయంతి సందర్భంగా గూడూరు మండల కేంద్రంలోని బిజెపి కార్యాలయంలో ఘనంగా నివాళులర్పించారు.ఈసందర్భంగా ఆయన చిత్రపటానకి పూలమాల వేసి పుష్పాంజలి ఘటించి దేశ సమైక్యతకు ఆయన చేసిన సేవలను నాయకలు స్మరించుకున్నారు.ఈకార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు రాసమల్ల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ దేశంలో ఒకే రాజ్యాంగం ఒకే జెండా ఉండాలనే సిద్దాంతంతో డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ జీవితాంతం పోరాడారని తెలిపారు.ఒకే దేశంలో రెండు జెండాలు రెండు విధానాఅలు ఉండకూడదని ఆయన ఆనాడే సృష్టంగా వ్యతిరేకించారని గుర్తు చేశారు. డాక్టర్ ముఖర్జీ ఆశయాలకు అనుగుణంగా కేంద్ర ప్రభుత్వం ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో ఆర్టికల్ 370 రద్దు వంటి చారిత్రాత్మక నిర్ణయాలు ఆమలు చేసి దేశ సమైక్యతను మరింత బలోపేతం చేసిందని పేర్కోన్నారు.డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ దేశబక్తి త్యాగస్ఫూర్తి నేటి తరానికి ఆదర్శప్రాయమని ఆయన ఆశయాలను ప్రజల్లో తీసెడుకోళ్లడం ప్రతి బిజెపి కార్యకర్త బాధ్యత అని అన్నారు. ఈకార్యక్రమంలో వార్డు సభ్యులు వినోద్ సురేష్ సీనియర్ నాయకుడు పడాల నాగరాజు బూత్ అధ్యక్షుడు ముదురుకోళ్ల క్షనువాస్ తదితరులు పాల్గోన్నరు.

## గ్రంథాలయం ప్రతీ గ్రామానికి జ్ఞానదీపం

### జిల్లా గ్రంథాలయ చైర్మన్ కోట రాజబాబు



**ప్రజాపక్షం/మహాదేవపూర్;**గ్రంథాలయం ప్రతి గ్రామానికి జ్ఞానదీపమని జిల్లా గ్రందాలయ చైర్మెన్ కోట రాజబాబు అన్నారు.సోమవారం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు తహసీల్దార్ సత్యనారాయణ స్వామి,ఆర్ఐ రెడ్డి,సర్పంచ్ హసీనాబానో అక్బర్ ఖాన్‌తోకలిసి మండలకేంద్రంలోని ప్రధాన కూడలి వద్ద గ్రందాలయ నిర్మాణానికి స్థల పరిశీలన చేసారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రందాలయం కేవలం పుస్తాలు ఉండే భవనం మాత్రమే కాదని గ్రామ భవిశ్యత్తును తీర్చిదిద్దే జ్ఞానకేంద్రమని అన్నారు.ప్రతి గ్రామంలో గ్రందాలయం ఉంటే ఆ గ్రామంలోని విదాద్యర్థులు,యువత,ఉద్యోగార్థులకు అపారమైన అవకాశాలను కల్పిస్తుందని అన్నారు.నేటి కాలంలో యువత ఎక్కువగా మొబైల్ ఫోన్లలో గడలకుండా పుస్తక పఠనంపై దృష్టి పెట్టాలని గ్రందాలయం యువత చెడు వ్యసనాలకు దూరంచేసి విజ్ఞానం,క్రమశిక్షణ,వ్యక్తిత్వ వికాసంవైపు నడిపిస్తాయని అన్నారు.లో నిరిమంచనున్న గ్రందాలయం ద్వారా విద్యార్థులు పోటీ పరీక్షలకు సిద్ధమౌతున్న అభ్యర్థులు,ఉద్యోగార్థులు,గ్రామప్రలు ఒకే చోట విలువైన పుస్తకాలు,దినపత్రికలు,విజ్ఞాన పాహిత్యం చదివే అవకాశం పొందుతారని.ప్రతి విద్యార్థి రోజూ కొంత సమయం గ్రందాలయంలో గడిపి పుస్తకాలను తన జీవితంలో భాగం చేసుకోవాలని అన్నారు.గ్రందాలయం ఏర్పడడం ద్వారా గ్రామంలో చదివే సంస్కృతి మరింత పెరిగి భావితరాలకు శాశ్వత జ్ఞానసంపద అందుబాటులోకి వస్తుందని అన్నారు.మహాదేవపూర్ ప్రధాన చైరస్తాలో ఏర్పాటు కానున్న గ్రందాలయం గ్రామ ప్రజలకు జ్ఞానదీపంలా వెలుగునిస్తూ విద్యారంగంలో నూతన అధ్యాయానికి నాంది పలుకుతుందని ఆశాభావం వ్యక్తం చేసారు.ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి కల్పన,మాజీ ఎంపిపి రాణీబాయి రామారావు,సీనియర్ కాంగ్రెస్ నాయకుడు వామన్ రావు,బ్లాక్ కాంగ్రెస్ మైనారిటీ అధ్యక్షుడు అస్రార్ ఖురేషి,కాటారం మార్కెట కమిటీ డైరెక్టర్ ఇర్షాద్ అహ్మద్,వార్డు సభ్యులు నల్లబూగ సమ్మయ్య,గడ్డం స్వామి,పడాల రాజమౌళి,చీర్లవంచ చంద్రశేఖర్,పూసాల హరీష్,నయ్యూమొద్దీన్,నాయకులు శాహిన్ ఖాన్, ఐత తిరుపతి రెడ్డి పాల్గొన్నారు.

## ప్రతీ పౌరుడు ఒక పోలీస్‌లా బాధ్యతతో వ్యవహరించాలి

**ప్రజాపక్షం/నర్సింహులపేట:** ప్రతి పౌరుడు ఒక పోలీసులా బాధ్యతతో వ్యవహరిస్తూ అనుమానాస్పద సంఘటనలపై అప్రమత్తంగా ఉంటే నేరాలను చాలా వరకు నివారించవచ్చని ఎస్సై వెంకన్న అన్నారు.సోమవారం మండలంలోని రామన్నగూడెం గ్రామంలో మహి మెమోరియల్ యూత్ ఆధ్వర్యంలో సిసికెమెరాలు,గ్రామ పంచాయితీకి టెంట్,విద్యార్థులకు నోట్ పుస్తకాలు,కంపాస్,పలకలు పంపిణీ చేశారు.రెండేళ్ల క్రితం మృతి చెందిన తమ మిత్రులు రహీంపాషా,శ్రవణ్‌కుమార్‌ల జ్ఞాపకార్థం ఈ సేవా కార్యక్రమం నిర్వహించినట్లు యూత్ సభ్యులు తెలిపారు.ఈ సందర్భంగా ఎస్సై వెంకన్న మాట్లాడుతూ..తమ మిత్రులను కోల్పోయిన బాధను సేవ కార్యక్రమాల రూపంలో సమాజానికి ఉపయోగపడేలా మలచడం అభినందనీయమన్నారు.మిత్రుల జ్ఞాపకాలను కేవలం స్మృతులకే పరిమితం కాకుండా,గ్రామానికి అవసరమైనా అందించడం ,విద్యార్థులకు విద్యా సామగ్రిని పంపిణీ చేయడం యువతలో ఉన్న సామాజిక చైతన్యానికి నిదర్శనమని పేర్కొన్నారు. మానవత్వం ,సామాజిక బాధ్యత కలిసినప్పుడు గ్రాభివృద్ధికి కొత్త దిశ లభిస్తుందని ఎస్సై సూచించారు.కార్యక్రమంలో కొత్త ఉపేందర్ రెడ్డి,సర్పంచ్ ధరేల్లి రాధికరమేష్,ఉపసర్పంచ్ జోగి ఉమేష్,గ్రామకార్యదర్శి నరేష్,వార్డు సభ్యులు వెంకన్న,సురేష్, స్రవంతి,మాజీ సర్పంచ్ బోడపట్ల నర్సయ్య,మాజీ ఉపసర్పంచ్ చుక్క మహేష్,మహి యూత్ అధ్యకులు ఉపేంద్రచారి పాల్గొన్నారు.

## దేవుడి మాన్యాలకు రక్షణేది

**ప్రజాపక్షం/నర్సింహులపేట:** రాష్ట్రంలో ఆలయ భూముల ఆక్రమణలు,వివాదాలను వేగంగా పరిష్కరించి దేవుడి మన్యాలను కాపాడాలని భాజపా ధార్మిక సెల్ రాష్ట్ర కన్వీనర్ అన్నావజ్జుల సూర్యప్రకాష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..కోర్టు నుండి స్టే తీసుకువచ్చి దేవుడి భుములను యథేచ్ఛగా అనుభవిస్తున్నరని ,ఆలయాలకు రావల్సిన లీజు లు, ఆదాయాలు నిలిచిపోయి ధూప దీప నైవేద్యాలకు కూడా నిధులు సరిపోవడం లేదన్నారు.ఎండోమెంట్ ట్రిబ్యునల్‌లో 1100 పైగా ఆలయ భుముల వివాదాలు పెండింగ్‌లో ఉన్నాయని ,సభ్యుల కొరత కారణంగా కేసుల పరిష్కారం అలస్యమవుతోం దన్నారు. ట్రి బ్యునల్‌కు ముగ్గురు సభ్యులతో కూడిన బెంచ్‌ను ఏర్పాటు చేసి ఆలయ ఆస్తుల రక్షణకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని చెప్పారు.

## గ్రామాల వారీగా ఎబి స్విచ్‌లు ఏర్పాటు చేయాలి

### వెంగంపేట ఉపసర్పంచ్ కట్ల భవాని విష్ణు



**ప్రజాపక్షం/గూడూరు;**భూపతిపేట విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో ని ప్రతి గ్రామానికి ప్రత్యేకంగా విలేజ్ కంట్రోల్ ఏబీ స్విచ్‌లను ఏ ర్పాటు చేయాలని వెంగంపేట ఉపసర్పంచ్ కట్ల భవాని విష్ణు వి ద్యుత్ శాఖ అధికారులను కోరారు. ఈమేరకు సోమవారం నిర్వహించిన గ్రీవెన్స్ కార్యక్రమంలో ఆయన అధికారులకు వినతిప త్రం సమర్పించారు.భూపతిపేట సబ్‌స్టేషన్ పరిధిలో వెంగంపేట చిన్న ఎల్లాపురం సీతానాగరం కోబల్‌తండా లైన్‌తండా గ్రామపంచాయతీలు ఉన్నాయని ప్రతి గ్రామపంచాతీ పరిధిలో అనేక హాబిటేషన్ల్ తండాలు ఉన్నాయని తెలిపారు. ప్రస్తుతం ఏ గ్రామంలోనై నా విద్యుత్ లైన్‌లో చిన్నపాటి లోపం తలెత్తి మరమ్మతుల కోసం ఎలసి (లైన్‌క్లియర్) తీసుకుంటే మొత్తం సబ్‌స్టేషన్ పరిధిలోని అన్ని గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిచిపోతోందని పేర్కోన్నారు .దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోంటున్నారని అన్నారు.ఈసమస్యకు శాశ్వత పరిష్కారంగా ప్రతి గ్రామానికి ప్రత్యేక విలేజ్ కంట్రోల్ ఎబి స్విచ్ ఏర్పాటు చేస్తే లోపం ఏర్పాడిన గ్రామంలో మాత్రమే విద్యుత్ సరఫరా నిలిపివేసి మరమ్మతులు చేపట్టవచ్చని మిగిలిన గ్రామాలకు నిరంతర విద్యుత్ సరఫరా కొనసాగుతుందని వివరించారు.వెంగంపేట గ్రామంలోని త్రీఫేజ్ విద్యుత్ లైన్‌కు సంబంధించిన పాత కేబుల్ తరచూ దెబ్బతింటుండటంతో విద్యుత్ అంతరాయాలు ఉర్పాదుతున్నాయని తెలిపారు.రైతులు ప్రజలు ఇబ్బందులను దృష్టిలో ఉంచుకోని పాత కేబుల్ స్థానంలో కొత్త కండక్టర్ ఏర్పాటు చేసి నిరంతర విద్యుత్ సరఫరా అందించాలని కోరారు. ఉపసర్పంచ్ కట్ల భవాని విష్ణు మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారంలో విద్యుత్‌శాఖ అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో గ్రామాల ప్రజలతో కలిసి భూపతిపేట విద్యుత్ సబ్‌స్టేషన్‌ను ముట్టడించాల్సి వస్తుందని హెచ్చరించారు.

# సీనియర్ మైనింగ్ సర్దార్‌లకు ఓవర్‌మ్యాన్ గ్రేడ్-బి ప్రమోషన్లు కల్పించాలి

## ఎఐటియుసి బ్రాంచ్ సెక్రటరీ రమేష్





**ప్రజాపక్షం/భూపాలపల్లి :** సింగరేణిలో రక్షణతో కూడిన ఉత్పత్తి లక్ష్యాల సాధనలో కీలక పాత్ర పోషిస్తూ, ఫ్రంట్ లైన్ సూపర్వైజర్లుగా విధులు నిర్వహిస్తున్న మైనింగ్ సిబ్బంది సమయానికి రావాల్సిన ఇంక్రిమెంట్లు, ప్రమోషన్లు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ బ్రాంచ్ సెక్రటరీ ఎం.రమేష్ అన్నారు. కంపెనీ జారీ చేసిన నోటిఫికేషన్ ప్రకారం సీనియర్ మైనింగ్ సర్దార్‌గా ఐదు సంవత్సరాల సేవ పూర్తి చేసిన ప్రతి ఉద్యోగికి ఓవర్‌మ్యాన్ గ్రేడ్‌బి ప్రమోషన్ ఇవ్వాలని కోరుతూ సోమవారం భూపాలపల్లి ఏరియా జీఎం కార్యాలయం ముందు ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి స్థానిక జీఎం ఏనుగు రాజేశ్వర్ రెడ్డి కి వినతి పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ, ఓవర్‌మ్యాన్ పోస్టుల ఖాళీలు లేవనే కారణాన్ని చూపుతూ యాజమాన్యం ప్రమోషన్లు ఇవ్వకుండా, అదే సమయంలో వారితో యాక్టింగ్ ఓవర్‌మ్యాన్ విధులను మాత్రం బలవంతంగా చేయిస్తోందని ఆయన విమర్శించారు. గతంలో క్యాడర్ స్కీం ఒప్పందంలో జరిగిన లోపాలను సాకుగా చూపుతూ మైనింగ్ సిబ్బందిని మానసికంగా, ఆర్థికంగా ఇబ్బందులకు గురిచేయడం సరికాదన్నారు. ఇప్పటికైనా గుర్తింపు సంఘం ఏఐటీయూసీ చర్చించి క్యాడర్ స్కీంను సవరించి, అర్హులైన 201617 బ్యాచ్ సీనియర్ మైనింగ్ సర్దార్‌లకు వెంటనే ఓవర్‌మ్యాన్ గ్రేడ్‌బి ప్రమోషన్లు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు.అలాగే, జేఎంఈటి సిబ్బంది ఒక సంవత్సరం శిక్షణ పూర్తి చేసినప్పటికీ వారికి షార్ట్ ఫైరర్/సర్దార్ ప్రమోషన్లు ఇవ్వకపోవడం అన్యాయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ ఆసిఫ్ పాషా, తోట మైనింగ్ స్టాప్ ఇంచార్జ్ రామచందర్, మైనింగ్ స్టాఫ్ నాయకులు సికిందర్ సింగ్, బుద్ధారం రాయమల్లు, అఖిల్, రాజ్ కుమార్, సురేష్, ఆర్గనైజింగ్ సెక్రటరీ గోవిందుల తిరుపతి, జగత్‌రావు, పిట్ సెక్రటరీలు కరీముల్లా, రాజేందర్, అహ్మద్ ఖాన్, పి.శ్రీనివాస్, మహిళా సూపర్వైజర్లు పెద్ద సంఖ్యలో మైనింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

## సిఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ

**ప్రజాపక్షం/ఇబ్రహీంపట్నంః** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని డబ్బా, వర్షకొండ, ములారాంపూర్, బర్తిపూర్, వేములకుర్తి, తిమ్మాపూర్, గొదూర్, ఇబ్రహీంపట్నం గ్రామాల్లో కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ సోమవారం పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన 18 మంది లబ్ధిదారులకు రూ.6.14 లక్షల విలువైన సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను వారి ఇంటి వద్దకే వెళ్లి అందజేశారు. అనంతరం ఇబ్రహీంపట్నం ప్రభుత్వ జిల్లా పరిషత్ హై స్కూల్ సమీపంలో నిర్వహించిన స్వర్గీయ మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి వేడుకలలో ఎమ్మెల్యే పాల్గొని బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల బీఆర్‌ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎబివి డిగ్రీ కలాశాల సెమిస్టర్ 2 ఫలితాలు విడుదల



**ప్రజాపక్షం/జనగామ టౌన్:** స్థానిక ఎబివి ప్రభుత్వ డిగ్రీ కళాశాల సెమిస్టర్ 2 ఫలితాలను ప్రిన్సిపల్ డా. కె శ్రీనివాస్, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ డా. బీఎన్ సురేఖ విడుదల చేశారు. ఉత్తీర్ణులైన విద్యార్థులను అభినందిస్తూ బోధన, బోదనేతర సిబ్బందికి, అలాగే కాకతీయ విశ్వవిద్యాలయం పరీక్షల విభాగానికి సహకారానికి కృతజ్ఞతలు తెలిపారు. కళాశాలలో శివరాత్రి పూజ, జాహ్నవి 9.8, అబ్దుల్ అజీం, సమీరా 9.0, షైనీ, సాత్విక్ 9.4, భవాని 9.6, ప్రకాశ్ 9.16, శివరాత్రి పూజ, జాహ్నవి 9.8, నివేదిత, సూరజ్ సింగ్ 9.44, నిఖిత, ఆఫ్రీన్ 9.28 జీపీఏ సాధించడంతో వారిని అభినందించారు.

## ఓటర్ ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియపై అవగాహన



**ప్రజాపక్షం/ కమలాపూర్:** కమలాపూర్ మండలంలోని వంగపల్లి గ్రామంలో హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ మాజీ అధ్యక్షులు ఎండి. అంజాద్ పాషా ఆధ్వర్యంలో వంగపల్లిలో ఎస్ఐఆర్ పై గ్రామ ప్రజలకు అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమాల ముఖ్య ఉద్దేశ్యం ఓటరు జాబితా ప్రత్యేక సవరణ ప్రక్రియపై ప్రజలకు అవగాహన కల్పించడం, అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో ఉండేలా చూడడం, ఎలాంటి తప్పులు, తొలగింపులు జరిగితే వాటిని సరిదిద్దడం వంటి అంశాలపై చర్చించడం జరిగింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఇంటింటికి వెళ్లి ఓటరు జాబితాను పరిశీలించడం, కొత్త ఓటర్ల నమోదు, చిరునామా మార్పులు, పేర్లు సవరణలు, తొలగింపులపై ప్రజలకు సమాచారం అందించడం వంటి కార్యక్రమాలను చేపట్టాలని, అలాగే ఓటు హక్కు ప్రజాస్వామ్యంలో అత్యంత విలువైన హక్కు అని, ప్రతి అర్హత కలిగిన పౌరుడు తప్పనిసరిగా ఓటరు జాబితాలో తన పేరు నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు. ప్రజలందరికి ఎన్నికల ప్రక్రియ పై అవగాహన పెంచడంతో పాటు ప్రతి ఒక్కరి ఓటు హక్కు పరిరక్షించబడేలా చర్యలు తీసుకోవడమే ప్రధాన లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ పేర్కొంది. బిఎల్ఓ ప్రభావతి కాంగ్రెస్ పార్టీ వార్డు సభ్యులు ఎలుకంటి అనిల్, ఎలుకటి వనిత అశోక్, సీనియర్ నాయకులు గూడెపు శంకర్, సినిమా కొత్తకొండ కృష్ణం రాజు, గట్టు శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## రైల్వే ట్రాక్‌పై వ్యక్తి ఆత్మహత్యాయత్నం

**ప్రజాపక్షం/జగిత్యాల :** విధి నిర్వహణలో అప్రమత్తత, వేగవంతమైన స్పందన, మానవీయ దృక్పథంతో ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ఓ వ్యక్తి ప్రాణాలను కాపాడిన మల్యాల పోలీస్ స్టేషన్‌కు చెందిన బ్లూ కోల్ట్స్ కానిస్టేబుళ్లు మధుసూదన్ రెడ్డి , వేణులను జిల్లా ఎస్పి అశోక్ కుమార్ ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ప్రజల ప్రాణాలను కాపాడడం పోలీసుల అత్యున్నత బాధ్యత అని పేర్కొన్నారు. ఆదివారం సాయంత్రం సమయంలో మల్యాల మండలంలోని నూకపల్లి గ్రామ శివారులో రైల్వే ట్రాక్‌పై ఓ గుర్తుతెలియని వ్యక్తి గాయాలతో పడిఉన్నాడని డయల్100 ద్వారా సమాచారం అందింది. సమాచారం అందుకున్న వెంటనే బ్లూ కోల్ట్స్ సిబ్బంది కానిస్టేబుళ్లు మధుసూదన్ రెడ్డి, వేణు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని ఒక వ్యక్తి మానసిక పరిస్థితి సరిగా లేక ఆత్మహత్యాయత్నానికి పాల్పడినట్లు గుర్తించారు. తలకు తీవ్ర గాయమై రైల్వే ట్రాక్‌పైనే పడిఉండటంతో ప్రాణాపాయం ఉన్నట్లు గ్రహించిన పోలీసులు ఏమాత్రం ఆలస్యం చేయకుండా వెంటనే అతడిని ట్రాక్‌పై నుంచి సురక్షిత ప్రాంతానికి తరలించారు. అనంతరం ప్రథమ చికిత్స అందించి, 108 అంబులెన్స్‌కు సమాచారం ఇచ్చి గాయపడిన వ్యక్తిని జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలిం చి మెరుగైన వైద్యం అందేలా చర్యలు చేపట్టారు.

## ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ జన్మదిన వేడుకలు



**ప్రజాపక్షం/బీర్‌పూర్ :** జగిత్యాల జిల్లా బీరుపూర్ మండలంలోని శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఆలయంలో జగిత్యాల నియోజకవర్గం అభివృద్ధి ప్రదాత జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ పుట్టినరోజు సందర్భంగా వారు ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని కోరుతూ బీర్ పూర్ మండల కేంద్రంలో శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రాంగాణంలో కేక్ కట్ చేసి ఘనంగా జన్మదిన వేడుకలు జరిపారు. ఈ కార్యక్రమంలో కేడీసీసీ జిల్లా డైరెక్టర్ ముప్పాళ రాంచందర్ రావు,కోల్వాయి పాక్స్ చైర్మన్ పోల్సాని నవీన్ రావు,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నారపాక రమేష్, శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయ చైర్మన్ చిర్ణేని శ్రీనివాస్,మండల సర్పంచులు ఎలమట్ల హరీష్,ఎడ్ల సృజన సుశిన్,శ్రీలత రాజు కుమార్,రంగు లక్ష్మణ్,కొనపెల్లి శేఖర్,చల్ల వినోద లక్ష్మణ్,చిక్రం మారుతి,బనుక సతీష్,బోడ సాగర్, మసీద్ తిరుపతి,మాజీ సర్పంచులు అజ్మర ప్రభాకర్,చుంచు నరేందర్ శీలం లింగన్న,నాయకులు ఆడేపు రవి కుమార్, ఎనుగంటి జితేందర్,మైదాం గంగారాజం,సంకుటాల జలపతి,చెటిపెల్లి సత్యనారాయణ, బోడ నరేష్,నారపాక అనిల్, పూదూరు గంగరవి, మామిడిపెల్లి రవిచంద్ర, నూర వినోద్, మామిడిపెల్లి రంజిత్, బూస సత్తన్న, పూదూరు మహేష్,అల్లె శ్రీధర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## శ్యాం ప్రసాద్ ముఖర్జీ జయంతి

**ప్రజాపక్షం/తరిగొప్పుల:** డా. శ్యాం ప్రసాద్ ముఖర్జీ జయంతిని పురస్కరించుకుని సోమవారం తరిగొప్పుల మండలంలోని బీజేపి పార్టీ కార్యకర్తలు పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మండల అద్యక్షుడు ఆవుల శ్రీనివాస్, సీనియర్ నాయకులు ఏడెల్లి రాం నర్సింహారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి పబ్బోజు రాం బ్రహ్మాచారి, కొన్ని రాజు, నాగభూషణం, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఎంపిని కలిసిన మండల అధ్యక్షుడు

**ప్రజాపక్షం/తరిగొప్పుల:** నూతనంగా మండల అధ్యక్షునిగా నియమించినందుకు ఎంపీ చామల కిరణ్ కుమార్‌రెడ్డికి కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పగలబోయిన యాదగిరి కృతజ్ఞతలు తెలిపారు. శాలువాతో సత్కరించడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ చేస్తున్న సంక్షేమ పథకాలన్నింటినీ ప్రతి ఒక్కరికీ తెలియపరచాలని గత ప్రభుత్వాలు చేసిన అవినీతిని ఎండగడుతూ కాంగ్రెస్ అందిస్తున్న పథకాలను వివరించాలని తెలియజేశారు. ప్రతిక్షణం పార్టీ ఎదుగుదల కోసం శ్రమించాలన్నారు.

## ఎంఇఓను సన్మానించిన ఉపాధ్యాయ సంఘాల నేతలు

**ప్రజాపక్షం/జఫర్‌గడ్:** మండల విద్యాధికారిగా ఇటీవల నూతనంగా పదవీ బాధ్యతలు చేపట్టిన మంగు జయప్రకాశ్‌ను ఉపాధ్యాయ సంఘాల నేతలు ఘనంగా సన్మానించారు. సోమవారం భోజన విరామ సమయంలో ఉపాధ్యాయ సంఘాల నేతలు ఎంఈవోను మానవ వనరుల కార్యాలయంలో కలిసి శుభాకాంక్షలు తెలుపుతూ సన్మానించారు. ఎంఈవో ఆధ్వర్యంలో మరింతగా విద్యారంగం పురోభివృద్ధి సాధించాలని సంఘాల నేతలు అభిలషించారు. ఈ కార్యక్రమంలో వివిధ సంఘాల బాధ్యులు వేణుగోపాల్, సురేష్, సీతారామయ్య, రామారావు, శ్రీనివాస్, నాగరాజు, మహేందర్, సతీష్, వేణు, గిరిబాబు, సుధాకర్‌రెడ్డి, వెంకటేశ్వర్లు, సుదర్శన్, రమేష్, స్వామి, శివ, రాజ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## 10న విద్యాసంస్థల బంద్

**ప్రజాపక్షం/జఫర్‌గడ్:** విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం 10న చేపట్టనున్న రాష్ట్రవ్యాప్త విద్యా సంస్థల బంద్‌ను విజయవంతం చేయాలని ఎస్‌ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు యాకన్న రాథోడ్ పిలుపునిచ్చారు. జఫర్‌గడ్‌లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల విలీన ప్రతిపాదనను విరమించుకోవాలని, ఖాళీ ఉపాధ్యాయ పోస్టుల భర్తీ, పెండింగ్ స్కాలర్‌షిప్స్, ఫీజు రియంబర్స్‌మెంట్ విడుదల, ప్రైవేట్ విద్యాసంస్థల ఫీజుల నియంత్రణతోపాటు విద్యార్థులకు మెరుగైన మౌళిక వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు. డిమాండ్లు నెరవేర్చకపోతే ఆందోళనలు ఉద్ధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో మండల నాయకులు హరీష్, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

## బిఎల్‌ఎలతో సమావేశం

**ప్రజాపక్షం/పాలకుర్తి:** ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి, టీపీసీసీ ఉపాధ్యక్షురాలు ఝాన్సిరెడ్డి ఆదేశాల మేరకు మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బీఎల్‌ఏలతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి మండల కాంగ్రెస్ అధ్యక్షులు పోగు శ్రీనివాస్ అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ బీఎల్‌ఏలకు పలు దిశా నిర్దేశాలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి బూత్ లెవెల్ ఏజెంట్ తమ పరిధిలోని ప్రతి ఓటరును వ్యక్తిగతంగా కలిసి అర్హులైన ప్రతి ఒక్కరి ఓటు న మోదు జరిగేలా బాధ్యతాయుతంగా పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు శ్రీనివాస్, సర్పంచ్‌లు బేతి కుమార్, రమ్య ప్రశాంత్, బిచ్చ్య, రజిత, పట్టన అధ్యక్షుడు నాగన్న, నాయకులు కృష్ణమూర్తి, ఐలేష్, భాస్కర్, పాల్గొన్నారు.

## దావెర అనిల్‌ను సన్మానించిన కాంగ్రెస్ శ్రేణులు

**ప్రజాపక్షం/దేవరుప్పల:** మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన దావెర అనిల్ కుమార్‌ని మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. కలిసిన వారిలో పల్లపు రవి, గుగులోతు రాజేందర్, నరసింగరావు, కడవెండి గ్రామశాఖ అధ్యక్షుడు చెన్నూరి రాంబాబు, మహేందర్, సురేష్, గనుపాక రమేష్ పాల్గొన్నారు.